


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

22-28 జనవరి, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 51 | పేజీలు : 10


## మంచి సంకల్పం..

# అభివృద్ధి వికసిస్తుంది

వివరాలు 2,3 లో

- ఏయూ సర్వముఖాభివృద్ధిపై శ్రీ చిన్న జీయర్ స్వామిజీ వ్యాఖ్య
- వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అభివృద్ధి విజన్‌పై ప్రశంస
- ఏయూ లో విస్తృత పర్యటన , ఊర్జా స్థూపానికి శంకుస్థాపన
- భవిష్యత్ లక్ష్యం, శక్తి సామర్థ్యాలు, విలువలపై విద్యార్థులకు దిశానిర్దేశం

మరో ప్రతిష్టాత్మక ఘట్టానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం శ్రీకారం చుట్టింది, విద్యార్థుల్లోనూ యూనివర్శిటీ వాతావరణంలోనూ పాజిటివ్ ఎనర్జీని పెంపొందించే దిశగా ముందడుగుసింది. కొన్ని దశాబ్దాలుగా నిర్మానుష్యంగా, అసాంఘిక శక్తులకు అడ్డాగా మిగిలి పోయిన వర్సిటీ భూవినే అందుకు వేదిక చేసుకుంది. ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జియర్ స్వామిజీ చేతులు మీదుగా ఈ ప్రతిష్టాత్మక క్రతువుకు పునాది వేసింది. ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి విజన్ లో భాగంగా కార్యరూపం దాల్చిన ఈ కార్యక్రమంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం మునుపెన్నడు ఎరుగని ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పాజిటివ్ ఎనర్జీని ప్రతిభంబించే ఊర్జా (ఎనర్జీ) స్థూపం నిర్మాణానికినాంది పలికిలింది.



శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జియర్ స్వామిజీ







వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

# ఏయూలో అట్టహాసంగా గణతంత్ర వేడుక

**ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత ఆర్మీ మేజర్ జనరల్ సరద్ కపూర్**

**త్రివిధ దళాలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, సెక్యూరిటీ విభాగాల గౌరవ వందనం స్వీకరించిన వీసీ ప్రసాదరెడ్డి, జనరల్ సరద్‌కపూర్**


ఏయూ న్యూస్, జనవరి : ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లో గణతంత్ర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముందుగా రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ మహాత్ముడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం న్యాయకళాశాల వద్ద ఉన్న బాస్కెట్ బాల్ మైదానంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ డి.జి.ఆర్ విభాగం డైరెక్టర్ జనరల్, మేజర్ జనరల్ శరద్ కపూర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు ఆంధ్రా యూనివర్సిటీ త్రివిధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. అనంరతం మేజర్ శరద్‌కపూర్ మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లో జాతీయ పతాకం ఆవిష్కరించే గౌరవం దక్కడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఇటువంటి అవకాశం కల్పించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లో

తరువాయి 4లో





# ఇద్దరు ఏయూ పూర్వ విద్యార్థులకు పద్మశ్రీ



ఏయూ న్యూస్, జనవరి : ఇద్దరు ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులను ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డు వరించింది. ఏయూ సైన్స్ కళాశాల ద్వారా ఎంఎస్సీ విద్యను అభ్యసించిన సంకురాత్రి చంద్రశేఖర్, అబ్బారెడ్డి నాగేశ్వరరావు లను భారత ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు ఎంపిక చేసింది.

తరువాయి 6 పేజీలో



## ప్రతిష్టాత్మకంగా

# దక్షిణ భారత వీసీల సమావేశం

- జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీల్లో నిర్వహణ
- పాల్గొననున్న 100 మంది ఉన్నత స్థాయి ప్రతినిధులు
- ఆతిథ్యంలో ఎలాంటి లోటు రాకూడదు
- నిర్వహణ కమిటీకి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి దిశానిర్దేశం




**ఏయూ న్యూస్, జనవరి :** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) సౌత్ జోన్ విశ్వవిద్యాలయాల ఉపకుల పతుల సమావేశాన్ని ఆంధ్రవిశ్వ విద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది. జనవరి 31, ఫిబ్రవరి 1వ తేదీలలో సమావేశాలు జరగనున్నాయి. దీనికి సంబంధిం చిన ఏర్పాట్లుపై వర్సిటీ పాలక మండలి సమావేశ మంది రంలో ఏయూ వైస్‌చాన్సలర్ పి.వి.జి.డి ప్రసాదరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి 100 మంది ఉన్నత స్థాయి అధికార ప్రతినిధు లు పాల్గొంటున్న నేపథ్యంలో ఏర్పాట్లను ప్రతిష్టాత్మకంగా నిర్వ హించాలని సమావేశాల నిర్వ హణ కమిటీకి దిశానిర్దేశంచే శారు.

తరువాయి 3లో

# మంచి సంకల్పం... అభివృద్ధే వికసిస్తుంది



ఏయూ న్యూస్, జనవరి : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని పరమహంస పరివ్రాజకాచార్య, అపర రామానుజులు, శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామిజీ బుధవారం ఉదయం సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి స్వయంగా స్వామీజీకి స్వాగతం పలికారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల హాస్టల్స్ మధ్య నూతనంగా అభివృద్ధి చేసి, విద్యార్థులకు ఉపయుక్తంగా వినియోగంలోనికి తీసకువచ్చిన సుమారు 16 ఎకరాల క్రీడా మైదానాన్ని చినజీయర్ స్వామీజీ ప్రారంభించారు. మైదాన ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న స్థూపానికి భూమిపూజలో స్వామీజీ స్వయంగా పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలతో ఈ కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. సహృదయతతో మైదానాన్ని పూర్తిస్థాయిలో తీర్చిదిద్ది







విద్యార్థులకు అందుబాటులోనికి తీసుకురావడానికి సంపూర్ణ సహకారం అందించిన లవ్ అండ్ కేర్ మినిస్ట్రీస్ నిర్వాహకులు, ఏయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ పి.ఏసుపాదం, రాజ రెడ్డి, రామకృష్ణరాజులను స్వామీజీకి వీసీ ప్రసాద రెడ్డి పరిచయం చేసారు. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ విజ్ఞాన,వికాసానికి మూలకేంద్రంగా ఏయూ నిలవాలన్నారు. ఈ మైదానానికి తేజస్సును ఇచ్చే స్థానంగా ఊర్జా అనే పేరును పెట్టినట్లు స్వామీజీ ప్రకటించారు. మైదానంలో ప్రత్యేకంగా నాలుగు స్థూపాలు, మధ్యలో పొడవైన స్థూపాన్ని నిర్మిస్తున్నారని తెలిపారు. విద్యకు ఇది మంచి ఊర్జా స్థానంలో నిలుస్తుందని అన్నారు.

అనంతరం విద్యార్థులతో కలసి 108 ఔషధ మెక్కలను నాటే కార్యక్రమంలో స్వామీజీ పాల్గొన్నారు. స్వయంగా శమీవృక్షాన్ని నాటారు. స్వామీజీ మొక్కను నాటిన వెంటనే విద్యార్థులు మైదానం చుట్టూ 108



ఔషధీగుణాలు కలిగిన మొక్కలను నాటారు. వీటిని రక్షణగా ట్రీ గార్డులను సైతం వెంటనే ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ మాఘ మాసవేళలో ఈ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించడం శుభ పరిణామమన్నారు. ఔషధాలకు రాణిగా చెప్పే శమీ వృక్షం సంపదకు నిలయమన్నారు. దైవం కూడా పూజించే వృక్షంగా శమీవృక్షం నిలుస్తుందన్నారు.

దశాబ్దాలుగా నిరాదరణకు గురయిన ఈ ప్రాంతాన్ని బాగుచేసి, అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి, విద్యార్థులకు, విద్య కార్యక్రమాలకు ఉపయుక్తంగా నిలిపే ప్రయత్నాన్ని అభినందించారు. కష్టతరమైన ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వీసీ ప్రసాద రెడ్డిని అభినందించారు. భవిష్యత్తులో ఆంధ్రవిశ్వవిద్యాలయం తన పూర్వవైభవాన్ని సంతరించుకుని మరింత పరిఢవిల్లుతుందని ఆశీస్సులు అందించారు.



# సాధనతోనే ఫలితం సాకారం

- ఏయూ యోగా కేంద్రం సందర్శనలో చిన జీయర్ స్వామీజీ
- జాతీయ స్థాయిలో వర్సిటీ యోగా కేంద్రం రాణించాలి
- యోగాతో మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యమని వెల్లడి
- వీసీ ఆచార్య ప్రసాదరెడ్డికి స్వామీజీ సత్కారం



ఏయూ న్యూస్, జనవరి : సాధనతో ఫలితాలు సాకారమవుతాయని పరమహంస పరివ్రాజకాచార్య, అపర రామానుజులు, శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామిజీ అన్నారు. ఏయూ యోగా కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి స్వయంగా స్వామీజీకి స్వాగతం పలికారు. ముందుగా పతంజలి మహర్షి విగ్రహానికి స్వామీజీ పూలమాల వేసారు. అనంతరం ఏయూ యోగా కేంద్రాన్ని పరిశీలించిన, విద్యార్థులను ఉద్దేశించి అనుగ్రహ భాషణ చేసారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా కేంద్రం జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా ఏయూ యోగా కేంద్రం సేవలు విస్తరించే దిశగా ప్రణాళిక సిద్ధంచేసి అమలు చేయాలని సూచించారు. ప్రధాని మోదీ కృషితో నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు భారతీయ యోగా చేరువ అయిందన్నారు. ఇది ఏయూ యోగా కేంద్రానికి ప్రేరణగా నిలవాలన్నారు. యోగ శిక్షకులకు ప్రపంచ వ్యాప్తంగా మంచి ఆదరణ ఉందన్నారు. దీనికి అనుగుణంగా నిపుణులను తీర్చిదిద్ది సమాజానికి అందించాలని సూచించారు. క్రమపద్ధతిలో యోగ విద్యను నేర్చుకుని, సమాజానికి అందించే నిపుణులను తీర్చిదిద్దాలన్నారు. శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం అయ్యే సమయానికి ఏయూ యోగా కేంద్రం యోగ విద్య బోధన, థెరపి రంగాలలో అత్యుత్తమ కేంద్రంగా రూపొందాలన్నారు. నిరంతర సాధన తోనే లక్ష్యాలు సాకారం అవుతాయన్నారు. లక్ష్య శుద్ధితో అవరోధాలను అధిగమించడం సాధ్య పడు తుందన్నారు. నిర్దిష్ట లక్ష్యాన్ని స్థిరపరచుకోవాలని సూచించారు. సాధన తోనే మానసిక సమతుల్యం సాధ్యపడు తుందన్నారు. కార్యక్రమంలో యోగా కేంద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్. ఆర్. భాను కుమార్, డాక్టర్ కె.రమేష్ బాబు, యోగా కేంద్రం ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## పరిపాలనాభవనం సందర్శన

ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిపాలనా భవనాన్ని చినజీయర్ స్వామీజీ విచ్చేసారు. వీసీ కార్యాలయంలో కొద్దిసేపు ఆసీనులయ్యారు. వీసీ ప్రసాద రెడ్డికి ఆశీస్సులు అందించి, వర్సిటీ అభివృద్ధి చెందాలని ఆకాంక్ష స్వామీజీ అందించారు. సంకల్పం మంచిదయితే వసతులు, వనరులు వాటంతటవే వస్తాయని స్వామీజీ అన్నారు.







# మీరు సాధించే కీర్తి కోసం దేశం ఎదురు చూస్తోంది

**అనుగ్రహ భాషణంలో చినజీయర్ స్వామి**

**భవిష్యత్ లక్ష్యం, శక్తి సామర్థ్యాలు, విలులపై విద్యార్థులకు దిశ నిర్దేశం**

**వీసీని సత్కరించిన స్వామీజీ**



ఏయూ న్యూస్, జనవరి : ప్రపంచానికి విలువలు కలిగిన ఉన్నత విద్యను అందించిన ఘనమైన చరిత్ర మన దేశానిది అని పరమహంస పరివ్రాజకాచార్య, అపర రామానుజులు, శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామిజీ అన్నారు. బుధవారం ఉదయం ఆంధ్రవిశ్వవిద్యాలయానికి విచ్చేసిన ఆయన బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో విద్యార్థులకు అనుగ్రహభాషణ చేసారు. ప్రస్తుతం పలు ప్రపంచ ప్రఖ్యాత యూనిర్సిటీలు సాధించిన కీర్తిని మన దేశం ఎప్పుడో సాధించిందన్నారు. 97 ఏళ్ల క్రితమే ఘన కీర్తిని పొందిన విద్యాలయాలకు మన దేశం చిరునామాగా నిలిచిందని, మరలా ఆ దిశగా మన విద్యా వ్యవస్థ ఎదగాలని సూచించారు. యంగ్ అండ్ ఎనర్జిటిక్ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి ఏయూ అభివృద్ధి కోసం బాటలు వేస్తున్నారన్నారు. మనం మంచి సంకల్పంతో చేసే పనికి చేసేపనికి సానుకూల శక్తి సహకరిస్తుందన్నారు. యువత మంచి ఆలోచనలు చెయ్యాలని, శక్తి సామర్థ్యాలను, నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. దేశం మీరు సాధించే కీర్తి కోసం ఎంతగానో ఎదురు చూస్తుందన్నారు. ప్రపంచంలో అత్యధిక యువ వనరులున్న మన దేశం ప్రపంచానికి భవిష్యత్ మార్గదర్శ కంగా నిలవాల న్నారు. గతంలో విదేశీ యులు ఎందరో భారత్‌కు వచ్చి విద్యను అభ్యసిం చిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రతీ వ్యక్తి ఉన్నస్థానం నుంచి మరింత ఉన్నత స్థానానికి చేరుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. దీనికి విద్య ఒక సాధనంగా నిలుస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న స్థానం నుంచి విముక్తిని అందించి మరొక ఉన్నత స్థానానికి తీసుకువెళ్లేది విద్యయే అని అన్నారు. ప్రతీ వ్యక్తి తన బలాన్ని, బలహీనతల్ని, అవకాశాలను, అవరోధాలను బేరీజు వేసుకుంటారని, ఈ ప్రక్రియలో లక్ష్యానికి స్తానం కల్పించకపోవడం సరికాదన్నారు. ప్రతీ వ్యక్తికి నిర్దిష్ట లక్ష్యం ఉండాలన్నారు. సమాజ హితం కోరుతూ చేసే ప్రతీ పని దేవుని సేవతో సమానమన్నారు. మాధవ సేవగా సర్వప్రాణి సేవ ఉండాలన్నారు. విద్యార్థులు తమ శక్తిసామర్థ్యా లను, నైపుణ్యాలను సమాజం కోసం వెచ్చించాలని సూచించారు. తద్వారా మీరు మెరుగైన జీవనం సాగిస్తూ, ఇతరులకు సైతం మెరుగైన జీవనం అందించడం సాధ్యపడుతుందన్నారు. మంచి ఉద్దేశాలు అనంతమైన బలాన్ని, సంతృప్తిని అందిస్తాయన్నారు. సత్‌సంకల్పంతో చేసే కార్యక్రమాలకు అవసరమైన వనరులు వాటంతటవే వస్తాయన్నారు. మనపై మనకు నమ్మకం లేకపోవడం మన బలహీనతగా మారుతోం దని, దీని నుంచి ముందగా బయటపడా లని చెప్పారు. అవరోధా లను అధిగమించి లక్ష్యాలను చేరుకోవాల న్నారు.

విద్యార్థులు ప్రగతి సాధించడానికి ఆకాశమే హద్దుగా నిలుస్తుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎందరో నిపుణులను, నిష్ణాతులను సమాజానికి అందించిందన్నారు. మంచి సృజనాత్మకత కలిగిన వ్యక్తులుగా మారాలని సూచించారు. తమకంటూ ఒక చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమలోని శక్తిని కార్యరూపంలో చూపాలని సూచించారు. విశ్వానికి ఉపయుక్తంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం యువత నిలవాలన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రామానుజాచార్యుల విగ్రహ ప్రాంగణాన్ని సందర్శించా లని విద్యార్థులను స్వామీజీ స్వాగతించారు.



ఆంధ్రవిశ్వవిద్యాలయానికి సమర్థత, మంచి మనస్సు కలిగిన ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఉపకులపతి గా ఉన్నారన్నారు. విశ్వవిద్యాలయ వ్యవస్థకు, ఆస్థులకు పరిరక్షకునిగా ఆయన చేస్తున్న కార్యక్రమాలను చూసానన్నారు. నిరాదరణకు గురైన ప్రదేశాన్ని మైదానంగా తీర్చిదిద్ది, విద్యా వ్యవస్థకు ఉపయుక్తంగా తీర్చిదిద్దారని, దీనిని తాను ఇప్పుడు చూసి, ఔషధ మెక్కలను నాటానన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి స్వయంగా స్వామీజీని స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఎంపిక చేసుకున్న విద్యార్థులను అభినందించారు. ఏయూ ప్రారంభం నాటి నుంచి మల్టీ డిసిప్లీనరీ విధానం అమలులో ఉందన్నారు. వైవిధ్యత కలిగిన కోర్సులను అందిస్తూ, భట్నాగర్ అవార్డు గ్రహీతలను మలిచినదిగా ఏయూ ఖ్యాతి గాంచిందన్నా రు. సి.వి రామన్, మోక్షగుండం విశ్వేస్వరయ్య వంటి వ్యక్తులు ఏయూలో సేవలు అందించడం జరిగిందన్నారు. దేశం కోరుకునే ఉత్తమమైన పౌరులుగా ఏయూ విద్యార్థులు మారాలన్నారు. మీ సంకల్పాలనికి దైవ శక్తి తోడవ్వాలని ఉద్దేశంతో ఈ రోజు చినజీయర్ స్వామీజీని ఏయూకు ఆహ్వానించడం జరిగిందన్నారు.

అనంతరం ఏయూ ప్రిన్సిపాల్స్, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులకు స్వామీజీ ఆశీస్సులు అందించి, ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా స్వామీజీ స్వయంగా వీసీ ప్రసాద రెడ్డికి కండువా కప్పి, పండ్లను ప్రసాదంగా అందజేసి, ఆశీస్సులు అందించారు.



# ప్రతిష్టాత్మకంగా దక్షిణ భారత వీసీల సమావేశం

మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో భాగం గా జనవరి 31న ఉదయం బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగు తుంది. అనంతరం ఏయూ కామర్స్ మేనేజ్ మెంట్, పూర్వవిద్యార్థుల సంఘం సమావేశ మందిరం, ఐఐఎం స్మార్ట్ క్లాస్‌రూమ్‌లలో సెషన్స్ జరుగుతాయి. దేశ వ్యాప్తంగా 90 మంది ఉన్నత స్థాయి ప్రతినిధులు, ఉపకులపతులు ఈ సదస్సుకు పాల్గొంటారు. రెండు రోజుల సదస్సులో భాగంగా వీరు ' రీసెర్చ్ అండ్ ఎక్స్‌లెన్స్ ఫర్ ట్రాన్స్‌ఫర్మేటివ్ హయ్యర్ ఎడ్యుకేషన్' అంశంపై చర్చలు, వారి, వారి అభిప్రాయాలు వెల్లడిసా ్తరు. సదస్సులో ఏఐయూ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొంటారు. ఈ సమావేశాల నిర్వహణపై కమిటీతో వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. అతిథులకు అందించే ఆతిథ్యం ప్రతిష్టాత్మకంగా ఉండా లని సూచించారు. అతిథుల వసతి కోసం దాదాపు 15 హోటళ్లలో రూములు సిద్ధం చేశారు. గ్రీన్‌పార్క్, దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్ట్, మేఘాలయ, బెస్ట్ వెస్ట్రన్ ప్లస్ వంటి ప్రతిష్టాత్మక హోటళ్లలో అతిథులకు వసతి కల్పనకు ఏర్పాట్లు చేశారు. ప్రతి అతిథికి ఒక ఇన్నోవా వాహనంతో పాటు ఏయూ ఆచార్యుడిని లేక సీనియర్ స్కాలర్‌ను సహాయకులుగా నియమించారు. అతిథి విశాఖ చేరుకున్నప్పటి నుంచి సమావే శాలు పూర్తి అయిన అనంతరం విశాఖ నుంచి వెళ్లేవరకూ వీరు అన్ని రకాల సదుపాయాలు కల్పించే విధంగా దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేవంలో భాగంగా ప్రారంభ కార్యక్రమంతో పాటు 3 సాంకేతిక సదస్సులు ముగింపు కార్యక్రమం జరగనున్నాయి. ఆయా వేదికలు, అక్కడ అతిథులకు అవసరమైన ఏర్పాట్లు, భోజనం తదితర సౌకర్యాల వివరాలను వీసీ కమిటీ ద్వారా తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రారంభ సమావేశానికి ఏయూ ఆచార్య లతో పాటు ఏయూ అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, విభాగ హెచ్‌ఓడీలు, హాజ రయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావే శాల నిర్వహణ సమయంలో వలంటీర్ల వినియోగం పైనా, వారికి అందించే ఐడీ కార్డులు, సౌకర్యాలపైనా వీసీ చర్చించారు. ఈ సమీక్షలో సమావేశాల నిర్వహణ సమన్వ యకర్తలు ఆచార్య కె.రాంజీ, ఆచార్య బి.మోహన వెంకట రామ్, ఈవెంట్ మేనేజర్స్ ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్, ఆచార్య ఎన్. విజయమోహన్, రిసెప్షన్ కమిటిలో ఆచార్య కె. భసవయ్యలతో పాటు ఆచార్య డీవీ ఎల్ మూర్తి, ఆచార్య కిశోర్ బాబు, ఉజ్వల్ కుమార్ గటక్, డాక్టర్ ఎస్. హరనాథ్, డాక్టర్ ఎన్.ఎం.యుగం దర్, డాక్టర్ సిహెచ్ ఆశా ఇమ్మానియేల్‌రాజ్, ఎకామిడేషన్ కమిటి ఆచార్య సిహెచ్ శ్రీనివాస ్రావు, డాక్టర్ ఎస్. సాం ్బంది, ఆచార్య కె. సత్యమూర్తి, ఆచార్య ఇ.ఎన్. ధనుంజయ్‌రావు, వార్డెన్లు డాక్టర్ కె. రమేష్, డాక్టర్ ఎ. పల్లవి, ఆచార్య కె. దుర్గారాణి, ఆచార్య వై. అబ్బులు, ఆచార్య డి. లలితాభాస్కరి, ఆచార్య సిహెచ్ వివిఎస్ భాస్కర్ రెడ్డి, ఆచార్య కె. రమాసుధ, కల్చరల్ ప్రోగ్రామ్ కమిటి లో ఆచార్య కె. సరస్వతి విద్యార్థి, ఆచార్య ఎ. అనురాధ తదితరులు ఉంటారన్నారు.



## పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**విభాగాలను పరిశీలించిన ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత**



ేఏయూ న్యూస్, జనవరి : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో పలు విభాగాలను రెక్టార్ ఆచార్య కె.సమత సోమవారం పరిశీలించారు. విభాగాలో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పారిశుధ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ద వహించాలని సిబ్బందికి ఆదేశించారు. విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. పారిశుధ్య లోపాలు లేకుండా, పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా విభాగ పరిసరాలు తీర్చిదిద్దాలన్నారు. టాయిలెట్స్ నిర్వహణ ప్రత్యక్షంగా గమనించారు. క్రింది స్తాయి సిబ్బంది నిర్లక్షంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. విద్యార్థుల ఆరోగ్యం ఎంతో ప్రధానమని, దీనిలో రాజీ పడేది లేదన్నారు.

# ఏయూలో అట్టహాసంగా గణతంత్ర వేడుక



మొదటి పేజీ తరువాయి

త్రివిధ దళాలలో విధులు నిర్వహిస్తున్న, నిర్వహించిన వారికి ఉన్నత ప్రమాణాలతో కూడిన కోర్సులు అందజేయడం గొప్ప విషయమని కొనియాడారు. సుమారు 5వేల మంది త్రివిధ దళాలకు చెందిన వారు ఇక్కడ విద్యార్థులుగా ఉండి కోర్సులు అభ్యసించి ఉత్తీర్ణత సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.



నేడు ఆంధ్ర విశ్వకళాపరిషత్ కీర్తి, ప్రతిష్టలు ప్రపంచ స్థాయిక చేరిందంటే దానికి కారణం వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి కృషి ఫలితమే అని కొనియాడారు. అదే విధంగా ఇటు త్రివిధ దళాల అధికారుల, అటు ఏయూకు సమన్వయం చేస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్ ఉజ్జల్ కుమార్‌ను సైతం కొనియాడారు. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడు తూ 74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అందరికి శు భాకాంక్షలు తెలిపారు. అదే విధంగా 1950సంవత్సరంలో భారతదేశం అతిపెద్ద ప్రజా గణతంత్ర దేశంగా ఏర్పడిందని గుర్తు చేశారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ మార్గదర్శకత్వంలో ప్రజాస్వామ్యం లో న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంలు మన గణతంత్రానికి పునాదులుగా నిలిచాయన్నారు.



రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక విధులను, ప్రజలు పాటించడం వలన ప్రాథమిక హక్కులు అనుభవించే వాతావరణం ఏర్పడుతుందని, దేశ పౌరులు అందరూ తమ కర్తవ్యాన్ని మరువరాదని పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ దార్శినకతకు అనుగుణంగా న్యాయమైన, ఉన్నత మైన విద్య అందరికీ అందించేం దుకు ఏర్పాటు ఐన నూతన విద్యా విధానాన్ని అందరికీ అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అను నిత్యం కృషి చేస్తున్నారని అదే విధంగా ఆంధ్ర విశ్వవిశ్వకళాపరిషత్ అభివృద్ధికి ఎనలేని సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహరావు, కె. శ్రీనివాసరావు, వై.రాజేంద్ర ప్రసాద్, భోభశ్రీ, విజయలక్ష్మి, ఎస్.కె.బట్టి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. కిషోర్‌బాబు, డీన్‌లు



ఆచార్య ఎన్ విజయమోహన్, ఎన్.ఎ.డి. పాల్ షారోన్ రాజు డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరుతు పాల్గొన్నారు.














ఆంధ్రవిశ్వవిద్యాలయం లో జనవరి 26 న జరిగన గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత ఆర్మీ మేజర్ జనరల్ శరద్ కపూర్ ఎన్‌సీసీ, విభాగాల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, జనరల్ శరద్‌కపూర్ త్రివిధ దళాల అధికార్లు దగ్గరకు వెళ్లి 74 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షాలు ను తెలియజేసారు. అలాగే ఎయూ ఎన్‌సిసి విభాగం, ఎన్ఎస్ఎస్, క్రీడా విభాగం, సెక్యూరిటి విభాగం, శానిటేషన్ విభాగం ఉద్యోగులు లు దగ్గరకు వెళ్లి అభినందనలు తెలిపారు. వర్సిటి ఆచార్యులకు, డీన్ లకు పరిశోధకులకు సీట్లు పంపిణీ చేసారు.

-( ఏయూ న్యూస్)













# నిత్య జీవనంలో లైఫ్ సైన్సెస్ కీలకం

**హ్యూమన్ జెనిటిక్స్ సదస్సులో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**

**బేసిక్ సైన్సెస్‌లో పరిశోధనలు విస్తృతం కావాలి**

**అంతర్జాతీయ స్థాయిలో ఏయూ శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తాం**

**కంప్యూటర్ సైన్స్, జెనిటిక్స్ శాస్త్రాల సమ్మేళనంతో బి.టెక్ కోర్సు ఏర్పాటు ప్రతిపాదన**

ఏయూ న్యూస్, జనవరి : లైఫ్ సైన్సెస్ సజీవమని, నిత్యనూతనమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ హ్యూమన్ జెనిటిక్స్ విభాగం గోల్డెన్ జూబ్లీ సంవత్సరాన్ని పురస్కరించుకుని, ఇండియన్ సొసైటీ ఆఫ్ హ్యూమన్ జెనిటిక్స్(ఐఎస్‌హెచ్‌జి) 47వ వార్షికోత్సవ సమ్మేళనాన్ని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 'న్యూ జెనిటిక్స్ అండ్ ఇట్స్ కంట్రిబ్యూషన్ టు హ్యూమన్ హెల్త్ అండ్ వెల్త్' అంతర్జాతీయ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ బేసిక్ సైన్సెస్‌లో పరిశోధనలు మరింత విస్తృతం కావాలన్నారు. వచ్చే సంవత్సరం నుంచి కంప్యూటర్ సైన్స్, జెనిటిక్స్ శాస్త్రాల సమ్మేళనంతో బి.టెక్ కోర్సును నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఉన్నత విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్నారన్నారు. ఏయూలో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్న విధానం వివరించారు. ఆలోచనలను, ఆవిష్కరణలుగా, పారిశ్రామిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. న్యూజెనిటిక్స్ అనేక వ్యాధులకు పరిష్కారాలను చూపుతోందన్నారు. స్థానికంగా ఎదురువుతున్న ఉద్దానం సమస్యల వంటి అంశాలపై పరిశోధనలు జరపాలన్నారు. ఉద్దానం సమస్యల పరిష్కారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. మరో మూడేళ్లలో ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్దిమహోత్సవం వైపు అడుగిడుతుందన్నారు. ఇండియన్ సొసైటి ఫర్ హ్యూమన్ జెనెటిక్స్ 50 వ జన్మదిన వార్సికోత్సవం కోసం ఎదురుచూస్తుందన్నారు. ఈ సమయంలో విశ్వవిద్యాలయం మూడు అంతర్జాతీయ సింపోజియమ్ ని ఏర్పాటు చేసి పంపవలసి ఉంటుందన్నారు.మూడు సంవత్సరాలుగా వర్సిటి విస్రృతమైన అభివృద్ధి జరుగుతుంది. వర్సిటి అభివృద్ధికి తోడ్పడుతున్న తన బృందానికి ప్రశంసలు తెలిపారు. అలాగే జియాలజీ జీవన వనరుల విభాగాన్ని ప్రోత్సాహం జరుగుతుందన్నారు. సదస్సు చైర్మన్ జి.పద్దయ్య సదస్సు ఆవశ్యకత, జెనిటిక్ రంగంలో జరుగుతున్న నూతన పరిశోధనలు, ఆవిష్కరణలను వివరించారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ హ్యూమన్ జెనిటిక్స్ అద్యక్షుడు డాక్టర్ మోనిక్ బెనర్జీ మాట్లాడుతూ జినోమిక్స్ రంగంలో పరిశోధకుల సంఖ్య తక్కువగా ఉందని, దీని సంఖ్య పెరగాలన్నారు. ప్రశ్నించడం వలన నేర్చుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. వచ్చే సంవత్సరం వార్షిక సదస్సును అహ్మదాబాద్‌లో నిర్వహిస్తామన్నారు., కన్వీనర్ డాక్టర్ సుబ్రత చక్రవర్తి, వ్యవస్థాపక సభ్యులు కె.సి మల్హోత్ర, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, సదస్సు కన్వీనర్ ఆచార్య జి.సుధాకర్, అమెరికాకు చెందిన జాన్ బ్లాన్‌జారో, డాక్టర్ పి.వి.ఎల్. రెడ్డి, జెఎన్‌యూ పూర్వ వీసీ డాక్టర్ రమేష్ బమిజాయ్, డి.రవీంద్ర,సుభాష్, తదితరులు ప్రసంగించారు. అనంతరం సదస్సు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు సదస్సులో పాల్గోన్న ప్రతినిధులను సాలువాతో సత్కరించి వర్సిటి మెమోంటో అందజేసారు.







# నిర్ధిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలి


- **ప్రశ్నించే తత్వం జ్ఞానాన్ని వృద్ధి చేస్తుంది**
- **ఫార్మశీ కళాశాల విద్యార్థుల స్వాగత సభలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**

ఏయూ న్యూస్, జనవరి : విశ్వవిద్యాలయంలో చేరిన తొలిరోజు నుంచి భవిష్యత్తులో సాధించాల్సిన నిర్ధిష్ట లక్ష్యం ఏర్పరచుకుని దానిని చేరుకునే దిశగా ముందుకు సాగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ ఫార్మశీ కళాశాల విద్యార్థుల స్వాగత సభలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రశ్నించే తత్వాన్ని కలగి ఉండాలని, తద్వారా జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవడం సాధ్యపడుతుందన్నారు. విభిన్న రంగాలలో విజేతలుగా నిలచిన వారి విజయ గాథలను చదవాలని సూచించారు. విజయం సాధించడంలో వారి ప్రయాణం, ఎదురైన సంఘటనలు వంటివి తెలుసుకోవాలన్నారు. ఆన్‌లైన్ కోర్సులను వీలయినన్ని చేయడానికి ఆసక్తి





చూపాలన్నారు. పరిశోధకులుగా మారాలని, దీనికి అవసరమైన నైపుణ్యాలను అందింపుచ్చుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి తన సామర్థ్యాలను ముందుగా తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. భవిష్యత్ తరాలకు ప్రతిభ, పనితీరే కొలమానాలుగా నిలుస్తాయన్నారు. విజనాయినికీ ప్రణాళిక అవసరమని, దీనిని తయారుచేసుకోవడంలో విద్యార్థులు నిమగ్నం కావాలన్నారు. ఏయూ ఫార్మశీ కళాశాల ఎందరో దిగ్గజాలను తీర్చిదిద్ది సమాజానికి అందించిందన్నారు. నేడు అనేక ఫార్మ పరిశ్రమల్లో ఏయూ పూర్వవిద్యార్థులు అత్యుత్తమ స్థానాలను అదిరోహించారన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను ఏయూ కల్పిస్తోందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుంటూ అత్యుత్తమ ప్రతిభా వంతులుగా మారాలన్నారు. కార్యక్రమంలో ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ ఏ.కె.ఎం పవార్, డాక్టర్ ఈశ్వర్ కుమార్, డాక్టర్ గిరిజా శాస్త్రి, డాక్టర్ గిరిజా శంకర్, మురళీ కృష్ణ, శైలజ, అరుణ్ సంతోష్‌లు పాల్గొన్నారు.






# భారత రాజ్యాంగం యొక్క ఫలం అంశంపై వక్తృత్వ పోటీలు

ఏయూ న్యూస్, జనవరి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఛైర్ ఆంధ్రాయూనివర్సిటి ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా భారత రాజ్యాంగం యొక్క ఫలం అంశంపై కాలేజీ విద్యార్థులకు పోటీలు క్విజ్ పోటీలు, ఎస్సె రైటింగ్, తదితర పోటీలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో ఈపోటీలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ బి.ఆర్ ఆంభేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ ఏయూ డాక్టర్ బి.ఆర్ అంభేద్కర్ ఛైర్ కార్యాలయంలో ఈ నెల 26న ఉదయం 10..30 గంటలకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నామని, పేయింటింగ్ , ఎస్సె రైటింగ్, క్విజ్ పోటీలు,ఎలక్యుషన్, పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ప్రతి కాలేజీ నుంచి క్విజ్ పోటీలుక ఇద్దరికి అనుమతి ఉంటుందని, ఎస్సేరైటింగ్ పోటీల్లో పాల్గోనే విద్యార్థులు వెయ్యి పథాలు మించకుండా రాయాలన్నారు. విజేతలకు సాయంత్రం 2 గంటల నుంచి 4 గంటల వరకు ప్రైజ్ లు అందించడం జరుగుతుందన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగం హెడ్ ఆచార్య వెంకటరావు పాల్గోన్నారు.




# ఇద్దరు ఏయూ పూర్వ విద్యార్థులకు పద్మశ్రీ



**ఏయూ ఉన్నతాధికారుల అభినందనలు**
**హర్షం వ్యక్తం చేసిన ఏయు బోటనీ, జువాలజీ విభాగాల ఆచార్యులు, విద్యార్థులు**



74 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ అవార్డులను వారికి అందజేసింది.

### ఆర్కిడ్ మొక్కలపై పరిశోధనలకు

అబ్బారెడ్డి నాగేశ్వరరావు. ఏయూ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బోటనీ విభాగం ద్వారా ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. బోటనీ విబాగం ఆచార్యులు డాక్టర్ ఆర్. శేషగిరిరావు పర్యవేక్షణలో 1985లో ఈయన పరిశోధన లు చేసారు. షిల్లాంగ్ బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియాలో రిసెర్చ్ ఫెలోగా ఆయనకు అవాకాశం లభించింది. అమర ఆర్కిడ్ జాతికి చెందిన 35 రకాల మొక్కలను కనుగొన్నారు. మణిపూర్‌లోని సెంటర్ ఫర్ ఆర్కిడ్ జీన్ కన్జర్వేషన్ ఆఫ్ ఈస్ట్రన్ హిమాలయన్ రీజియన్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ 2012లో ఆయన పదవీ విరమణ చేశారు. ఈయన పరిశోధనలకు గుర్తింపుగా ప్రభుత్వం 2 ఆర్కిడ్ జాతి మొక్కలకు ఆయన పేరు పెట్టింది. ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన ఈయనకు సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును బహూకరించింది.

### సంకురాత్రి టస్ట్ ద్వారా

డాక్టర్ చంద్ర శేఖర్ సంకురాత్రి ప్రకాశం జిల్లా సింగరాయకొండలో 1943లో జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జువాలజీ విభాగంలో ఎంఎస్‌సీ చేసిన ఆయన అనంతరం కెనడాలోని ఆల్బెట్టా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. సంకురాత్రి గ్రామీణ పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం పాఠశాలను స్థాపించడంతో పాటు, సంకురాత్రి ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నాణ్యమైన కంటి వైద్యం అందించడానికి 1993 జనవరి లో శ్రీ కిరణ్ నేత్ర చికిత్సాలయం ప్రారంభించారు. ఈ చికిత్సాలయం ద్వారా 37 లక్షల మందికి నాణ్యమైన కంటి వైద్యం అందించడంతో పాటు 3.40 లక్షల మందికి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి, రికార్డు సృష్టించారు. సమాజానికి ఆయన అందిస్తున్న అత్యుత్తమ సేవలకు గాను భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసి, 74వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా అవార్డును ప్రదానం చేసింది.

ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డితో పాటు ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు, పలువురు ఏయూ ఉన్నతాధికారులు, విభాగం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# ఉపాధ్యాయులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత**

ఏయూ న్యూస్, జనవరి :21వ శతాబ్దపు నైపుణ్యం, బోధన పద్దతులు అనే అంశంపై ఉన్నత విద్యా మండలి, కామన్ వెల్త్ - ఎడ్యుకేషనల్ మీడియా సెంటర్ ఫర్ ఏసియా, ఆంధ్ర విశ్వకళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో హెచ్‌ఆర్‌డీసీ కేంద్రంలో ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత పాల్గొని మాట్లాడారు. నూతన విద్యా విధానం ద్వారా వచ్చిన మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలసిన ఆవశ్యకత ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. జ్ఞానాన్ని సముపార్జించుకోవడం ఎంత ముఖ్యమో ఆ జ్ఞానాన్ని తిరిగి విద్యార్థులకు సంచడంపై నైపుణ్యాలను కలిగి ఉండాలన్నారు. 21వ శతాబ్దంలో బోధన పద్ధతులను నవీకరించుకొని, వాటిని విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా శిక్షణను పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు అందజేశాఉ. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ దినకర్‌రెడ్డి, కార్యక్రమ గౌరవ అతిథి హెచ్.ఆర్.డి.సి. కేంద్ర సంచాలకులు, ఆచార్య టి.వి.కృష్ణ, కార్యక్రమం సంచాలకులు, సభాధ్యక్షుడు ఆచార్య ఎన్.ఎ.డి. పాల్ తదితరులు పాల్గొన్నారు.





## ఈ వారం డాక్టరేట్లు

### కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో రామలక్ష్మికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, జనవరి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో పరిశోధక విద్యార్థి ఎం.వి.ఎస్ రామలక్ష్మికి డాక్టరేట్ లభించింది. ఎకడమిక్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ ఎన్. కిషోర్ బాబు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో రామలక్ష్మికి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

### వృక్ష శాస్త్రంలో దివ్యజ్యోతికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, జనవరి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగంలో పరిశోధక విద్యార్థి ఎల్.బి. దివ్యజ్యోతికి డాక్టరేట్ లభించింది. డాక్టర్ బి. సుజాత పర్యవేక్షణలో బోటనీకి సంబంధించి చేసిన పరిశోధనకు గాను దివ్య జ్యోతికి డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో దివ్యజ్యోతికి పీహెచ్‌డీ ఉత్తర్వులు అందజేసి, అభినందించారు. దివ్యజ్యోతి పీహెచ్‌డి అందుకోవడంపై ఆచార్యులు, తోటి పరిశోధక విద్యార్థులు నాన్ టీచింగ్ స్టాఫ్ హర్షం వ్యక్తం చేశారు.

### ఆర్ధశాస్త్ర విభాగంలో ప్రభాకర రావుకు డాక్టరేట్



ఏయూ న్యూస్, జనవరి : ఆంధ్రా యూనివర్సిటీ ఆర్థశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి యార్ల గడ్డ ప్రభాకరరావుకు డాక్టరేట్ లభించింది. విభాగం ఆచార్యులు డాక్టర్ బి.లిల్లీగ్రేస్ యూనిస్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో డాక్టరేట్ ఉత్తర్వులు అందజేసి అభినందించారు. రాజమహేంద్రవరం వి.టీ జూనియర్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ప్రభాకరరావును అభినందించారు.

# స్వీయ అభ్యసనం ఎంతో అవసరం




ఏయూ న్యూస్, జనవరి : విద్యార్థులు స్వీయ అభ్యసనం అలవరచుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. శుక్రవారం ఉదయం ఏయూసైకాలజీ విభాగంలో నిర్వహించిన ' నేషనల్ సెమినార్ ఆన్ రోల్ ఆఫ్ ఫోరన్సిక్ సైకాలజిస్ట్ ఇన్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన అంశాలను అభ్యశించే మనస్తత్వాన్ని కలిగి ఉండాలన్నారు. ఇతరుల భావాలను గుర్తించే సామర్ధ్యం సైకాలజిస్ట్‌లకు అవసరమన్నారు. సానుకూల దృక్పథంతో ఆలోచన చేయడం, పనిచేయడం ఎంతో అవసరమన్నారు. నేరాలు జరిగిన సందర్భాలలో ఇటీవల కాలంలో ఫోరన్సిక్ సైకాలజిస్ట్‌ల ప్రాముఖ్యత పెరుగుతోందన్నారు. ఇటువంటి సమయంలో వీరు అందించే వివరాలు, నివేదికలు తీర్పులు వెలువరించడంతో ప్రభావం చూపుతాయనే విషయం గుర్తించాలన్నారు. ఫోరెన్సిక్ సైకాలజిస్ట్‌లు పోలీసులు, న్యాయ, కారాగరాలు, స్వచ్ఛంద సంస్థలు, బాధితులు, దోషులు ఇలా విభిన్న వ్యవస్థలు, వ్యక్తులతో పనిచేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. దీనికి అనుగుణంగా తమ సామర్ధ్యాలు, నైపుణ్యాలు పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

విశిష్ట అతిధి సీబీఐ, ఏసిబి సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్.మురళి మాట్లాడుతూ ఫోరన్సిక్ సైకాలజిస్ట్‌లు చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నేరగాళ్ల మనస్సును చదివే ప్రయత్నం చేయాల్సి ఉంటుందన్నారు. విచారణ ప్రక్రియలో సహాయ కారిగా వీరు నిలుస్తారని, వీరు ఇచ్చే నివేదికను న్యాయస్థానం పరిగణలోనికి తీసుకుంటుందన్నారు. బాధితులకు, నేరం పాల్పడిన వారికి సైతం సైకాలజిస్ట్‌ల అవసరం ఉంటుందన్నారు. ప్రతీ పోలీస్ స్టేషన్‌లో ఫోరన్సిక్ కిట్ ఉంటుందని, నేరం జరిగి సందర్భాలను విశ్లేషించడం, నేరగాళ్ల నుంచి నిజాన్ని రాబట్టడం తదితర ప్రక్రియలను వివరించారు. గత రెండు దశాబ్దాలలుగా భారత్‌లో ఫోరన్సిక్ సైకాలజిస్ట్‌ల ప్రాముఖ్యత పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్ రాజు సదస్సు ప్రాముఖ్యత, నిపుణుల ప్రసంగాలు తదితర అశాలను వివరించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు సభకు అద్యక్షత వహించారు.







## ఇంజనీరింగ్,ఆర్ట్,సైన్స్,లా,ఫార్మా, ఐఎఎస్ఇ హాస్టల్స్ లో గణతంత్ర వేడుకలు



ఏయూ న్యూస్, జనవరి :ఆంధ్రవిశ్వవిద్యాలయం సిల్వర్ జూబ్లీ క్రీడా మైధానంలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిధిగా విచ్చేసిన భారత ఆర్మీ మేజర్ జనరల్ శరద్ కపూర్ జాతీయ జండా ఆవిష్కరించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మరో ముఖ్యవక్తగా పాల్గోని గౌరవందనం స్వీకరించారు. అనంతరం వివిధ ఏయూ కళాశాలల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ నేపధ్యంలో ఇంజనీరింగ్ కళాశాలలో రెక్టార్ ఆచార్య కె. సమత, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు, ఫార్మా లో ప్రిన్సిపాల్ ఆచార్య వై. రాజేంధ్రప్రసాద్, ఐఎఎస్ఇ, ప్రిన్సిపాల్ ఆచార్య శోభశ్రీ, ఆర్ట్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఎ నర్సింహారావు, హాస్టల్స్ మహారాణి పేటలో చీఫ్ వార్డెన్ డాక్టర్ ఎ.పల్లవి, నాగార్జున హాస్టల్ లో చీఫ్ వార్డెన్ డాక్టర్ వీర్రాజు,తదితర హాస్టల్స్ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.



# జయహో జనగణమన ప్రోమో ఆవిష్కరించిన

## వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ఏయూన్యూస్, జనవరి :**స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ ఆధ్వర్యంలో ఈనెల 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహిసున్న జయహో జనగణమన వారోత్సవాలు ప్రోమోను ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి సోమవారం ఆయన ఛాంబర్ లో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జనగణమన గీతాలాపన ప్రతి భారతీయుడి భాద్యత అన్నారు. గతంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్లాటినం జూబ్లీ క్రీడామైదానంలో ఏయూ ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ సంయుక్తంగా జనగణమన శత వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని గుర్తు చేసారు. వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షులు ఏయూ సైకాలజీ పరిశోధక విద్యార్థి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ విద్యార్థులలో దేశ భక్తి పెంపొందించడాలనే ఉద్దేశంతో స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ చేపడుతున్న జయహో జనగణమన కార్యక్రమం అభినందనీయమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయకళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె. పల్లవి మాట్లాడుతూ జనగణమన గొప్పతనం విద్యార్థులు తెలిసేలా వారోత్సవాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణ మూర్తి మాట్లాడుతూ భారత ప్రభుత్వం విశ్వకవి రవీంధ్రనాధ్ ఠాగూర్ రచించిన జనగణమనను జాతీయ గీతంగా ఆమోదించి జనవరి 24కు 73 సంవత్సరాలు పూర్తియిన సందర్భ ంగా వారం రోజుల పాటు జిల్లాలో జనగణమన గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 1ట వ తేదీన ముగింపు కార్యక్రమం ప్రభుత్వ మహిళా కళాశాల ఎదురుగా సెంట్రల్ పార్క్ వద్ద నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు జనగణమన రవీంద్రనాధ్ ఠాగూర్ అనే అంశంపై వక్రృత్వ,వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు జి. ప్రదీప్‌రాజ్, మహమ్మద్ ఇషాక్, కె. నరేష్,కె. రామకృష్ణసుధాకర్ పట్నాయక్ తదితరులు పాల్గోన్నారు.






# పూర్వవిద్యార్థులు 1960 - 65 డైమండ్ జూబ్లీ మీట్

## ముఖ్యఅతిథిగా పాల్గోన్న వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి







ఏయూ న్యూస్, జనవరి :ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ చదివిన 1960-65 బ్యాచ్ విద్యార్థులు ఈనెల 19 నుంచి 22 వరకు డైమండ్ జూబ్లీ మీట్ హోటల్ మంత్రిస్ లో అట్టహాసంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఈనెల 22 న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూర్వ విద్యార్థులు నుద్దేశించి ప్రశంగించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం 2025 నాటికి వందేళ్లు పూర్తి చేసుకుంటుందన్నారు. శతాబ్ది ఉత్సవాలను నిర్వహించేందుకు ఇప్పటి నుంచి ఏర్పాటు జరుగుతున్నాయని, పూర్వవిద్యార్థులు ప్రపం వ్యాప్తంగా ఉన్నారని వీరందరికి సమాచారం అందించి ఈ ఉత్సవాల్లో పాల్గోనాలని సూచించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి  పూర్వ విద్యార్థులు చేస్తున్న సేవలు మరువలేనివిగా తెలిపారు.పూర్వవిద్యార్థులు ఏయూ న్యూ హాస్టల్ భవన నిర్మాణం చేస్తున్నారని వీసీ వీరికి అభినందనలు తెలిపారు. అలాగే వివిధ విభాగాల్లో పూర్వవిద్యార్థులు పేరున ప్రతిభ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందించడం జరుగుతుందన్నారు.పూర్వవిద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీ పతిరావు మాట్లాడుతూ డైమండ్ జూబ్లీ సెలాబ్రేషన్ 2020 లో చేయాల్సి ఉండగా కోవిడ్ వలన చేయలేకపోయామన్నారు. 120 మెంబర్లుకు గాను ఇక్కడ 80 మంది పూర్వవిద్యార్థులు హాజరయ్యారయ్యామన్నారు. వర్సిటి సహాకారం అందించే విధంగా చర్చించడం జరిగిందన్నారు.ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వర్సిటి అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని, వర్శిటి లో భవన నిర్మాణాలు, 73 ఎకరాల భూమి అభివృద్ధి, పోలమాంబ గుడి వద్ద 2.8 ఎకరాలు వర్సిటికి చెందిన భూమి కబ్జా చేస్తే ఆ భూమిని వెనక్కి రప్పించి వర్సిటి మేలు చేసారన్నారు. విద్యార్థులకు ప్లేస్ మెంట్, స్టార్టప్స్, ఇంకుబేషన్ సెంటర్ ఏర్పాటు, అకడమిక్ పరంగా అభివృద్ధి చేసిన ఘనత ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి కే దక్కిందన్నారు. పూర్వ విద్యార్థులమంతా అభినందిస్తున్నామని ఈసందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు కె. సుబ్బిరెడ్డి మాట్లాడుతూ తామంతా ఇక్కడ సమావేశం కావడానికి కారణం విశాఖ ఎగ్జిక్యూటివ్ కేప్టల్ గా మంచి అభివృద్ధి సాదిస్తుందన్నారు. ఇక్కడ ఈనెల 19 నుంచి 22 వరకు ఇక్కడే ఉండి పలు పర్యాటక ప్రాంతాలు సందర్శించినట్లు తెలిపారు. అలాగే ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. మెకానికల్ ఇంజనీర్ యుఎస్ఎ ఉంటున్న రత్నచిట్టూరి మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం గ్లోబల్ యూనివర్శిటిగా ఇటీవల ఖ్యాంతి సాదించినట్లు తెలిపారు. ఏయూ అభివృద్ధికి తామంతా ముందుండి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సహాకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్శులను వీసీ ఘనంగా సన్మానించి మెమోంటోలు అందించారు. అలాగే డైమండ్ జూబ్లీ మీట్ పుస్తకాన్ని వీసీ చేతులు మీదుగా ఆవిష్కరించారు.









# ఓటు ప్రాముఖ్యతను గుర్తించాలి

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

ఏయూ న్యూస్, జనవరి : 13వ జాతీయ వాటర్ల దినోత్సవ కార్యక్రమం విఎంఆర్డిఎ చిల్డ్రన్ ఎరీనాలోలోజిరిగింది. ఈసందర్భంగా జిల్లా న్యాయమూర్తి జి. గోపి, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎ. మల్మిఖార్జున కలిసి జ్యోతి ప్రజ్వలన చేసారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పేర్కోన్నారు. జిల్లా కలెక్టర్ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు ను రాష్ట్ర గవర్నర్ భిష్వభూషన్ హరిచందన్ చేతులుమీదుగా స్వీకరించడం ప్రశంసనీయంగా పేర్కోన్నారు. జాయింట్ కలెక్టర్ కె. యస్ విశ్వనాథన్ తదితర అధికార్లు ప్రశంగించారు. అనంతరం వీసీ ప్రతిజ్ఞ చేయించారు.









# ఏయూను సందర్శించిన ఎన్‌జిఆర్ఐ శాస్త్రవేత్త

## ఏయూతో అవగాహన ఒప్పందం చేసుకునే దిశగా చర్చలు

## చైర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయాలని ఆహ్వానించిన వీసీ

ఏయూ న్యూస్, జనవరి, ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(ఎన్‌జిఆర్ఐ) చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ బి.ప్రశాంత్ కుమార్ పాత్రో సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కార్యాయలంలో భేటీ అయ్యారు. ఏయూతో సంయుక్తంగా కలసి పనిచేయాలని వీసీ ఆహ్వానించారు. రెండు సంస్థలు సమిష్టిగా పనిచేస్తూ పరిశోధన రంగంలో మరింత ప్రగతి సాధించడం వీలవుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఏయూతో అవగాహన ఒప్పందం చేసుకునే అంశాలపై చర్చించారు. ఏయూలో ఎన్‌జిఆర్ఐ తరపున చెయిర్ ప్రొఫెసర్‌ను ఏర్పాటు చేయాలని వీసీ సూచించారు. మూడు సంవత్సరాల కాలానికి దీనిని ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఏయూలో పదుల సంఖ్యలో చెయిర్ ప్రొఫెసర్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ దిశగా ఆలోచన చేయాలని ప్రశాంత్ కుమార్ పాత్రో ను కోరారు. ఎన్‌జిఆర్ఐతో కలసి పనిచేయడానికి ఏయూ సిద్దంగా ఉందని, సంయుక్తంగా పనిచేయడానికి అనువైన రంగాలను గుర్తించాలని సూచించారు. వర్సిటీ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.కార్యక్రమంలో జియో ఫిజిక్స్ ఆచార్యులు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున ప్రశాంత్ కుమార్‌ను సత్కరించారు. అనంతరం విభాగ విద్యార్థులకు ప్రశాంత్ కుమార్ ప్రసంగం చేసారు.




# మహిళల వెయిట్‌లిఫ్టింగ్‌లో బంగారు పతకం



ఏయూ న్యూస్, జనవరి :ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఆంధ్రవిశ్వవిద్యాలయం వెయిట్ లిఫ్టింగ్ జుట్టలో ఎంపికయిన ఎస్. పల్లవికి 64 కిలో ల విభాగంలో బంగారు పతకం లాభించింది.ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి క్రీడాకారిణి పల్లవి ని అభినందించారు. ఏయూ డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ ఈపోటీలు కాలికట్‌లో ఈ పి.టి ఉషా ఇండోర్ స్టేడియంలో కాలికట్ లో ఈనెల 27 నుంచి 29 వరకు జరుగుతున్నాయని తెలిపారు. ఈ పోటీల్లోఅత్యంత ప్రతిభను వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి పల్లవి గోల్డ్ మెడల్ సాదించిందన్నారు.ఈ సందర్భంగా ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. పల్లవి, డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు వెయిట్ లిఫ్టింగ్ కోచ్ గా వ్యవహరిస్తున్నట్లు డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. వ్యాయామ విద్యా విబాగం పరిశోధకులు, వివిధ ఎఫిలియేషన్ కళాశాలల పిడిలు, లెక్చరర్స్ అభినంధనలు తెలిపారు.




# ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

## -సూర్య హారతి,ఆదిత్య హృదయం పఠించిన విద్యార్థులు

## సూర్యనమస్కారాలు ప్రదర్శించిన విభాగ విద్యార్థులు



ఏయూ న్యూస్, జనవరి, ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా కేంద్రం లో శనివారం రథసప్తమిని ఘనంగా నిర్వహించారు. విభాగలో సూర్య హారతి, ఆదిత్య హృదయం పఠించారు. ముందుగా సూర్యభగవానుడికి పూజా కార్యక్రమంతో వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సూర్య నమస్కారాలను మంత్రపూర్వకంగా సాధన చేశారు. సూర్యునికి, మానవునికి ఉన్న సంబంధాన్ని యోగా కేంద్రం



సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్ వివరించారు. సూర్య జయంతిగా కూడా దీనిని జరుపకుంటామని ఆయన తెలిపారు. యోగ ఆసన, క్రియలను అనుసంధానం చేస్తూ సాధన చేయాలని సూచించారు. సాగరతీరంలో సువిశాలమైన ప్రకృతి ప్రాంగణంలో ఏయూ యోగ కేంద్రం అందరికీ సేవలు అందిస్తోందన్నారు. నిపుణులైన యోగ అధ్యాపకుల పర్యవేక్షణలో కోర్సులను నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యోగాను అందరూ సాధన చేస్తూ, ఆరోగ్యాన్ని పొందాలన్నారు.యోగ సాధనలో సూర్య భగవానుడికి, సూర్య నమస్కారాలకు ఉన్న ప్రాధాన్యత, ప్రాముఖ్యతలను విభాగాధిపతి డాక్టర్ కె.రమేష్ బాబు వివరించారు. సూర్య గమనాన్ని తెలియజేసే పండుగగా దీనిని జరుపుకోవడం జరుగుతుందన్నారు. డాక్టర్ విష్ణుప్రసాద్ మాట్లాడుతూ మన శరీరానికి అవసరమైన విటమిన్ డి కేవలం సూర్య భగవానుడి నుంచి వస్తుందన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన యోగా పిరమిడ్ చిన్నారుల ప్రతిభకు నిదర్శనంగా నిలచాయి.విభాగ విద్యార్థిని బి.యామిని అత్యంత క్లిష్టమైన ఓంకార ఆసన,




పూర్ణ శలభాశన, పద్మబకాసనం, గండబేరుండాసనం, త్రివిక్రమాసనం ఆసనాలను అలవోకగా ప్రదర్శించి అందరి మన్ననలు అందుకున్నారు. అనంతరం సూర్యునికి ఉసిరి కాయలో నేతి దీపాలు వెలిగించి నివేదన చేసారు. అనంతరం ధ్యానం సాధన చేసారు. కార్యక్రమంలో విభాగ విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని యోగ సాధన చేసారు.విభాగ విద్యార్థి బోకం శ్రీనివాస్ కార్యక్రమానికి సమన్వయం చేసారు.




# కేన్సర్ వ్యాధి గ్రస్తులకు వెంట్రుకలను దానం చేయడం ద్వారా ఆత్మవిశ్వాశం

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

ఏయూ న్యూస్, జనవరి :కేన్సర్ వ్యాధిగ్రస్తులకు వెంట్రుకలను దానం చేయడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు వారికి ఆశలు కల్పించాలని ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి అన్నారు. వింగ్స్‌ఫర్‌లైఫ్ మరియు హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్ ద్వారా స్ట్రాండ్స్ ఆఫ్ హోప్ అండ్ కరేజ్ హెయిర్ డొనేషన్ డ్రైవ్ పోస్టర్‌ను వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆవిష్కరించారు. వింగ్స్ ఫర్ లైఫ్ కు చెందిన జ్యోతిర్మయి,రష్మీ మాట్లాడుతూ జనవరి 29 నుంచి ఫిబ్రవరి 3 వరకు సీతమ్మధారలోని నేచురల్ బ్యూటీ సెలూన్ లో ప్రజలు జుట్టును దానం చేయవచ్చన్నారు.



# భారత రాజ్యాంగం యొక్క ఫలం పై వ్యాసరచన పోటీలు

## బహుమతులు ప్రధానం చేసిన  ఏయూ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గిరిజా ఆగస్టిన్



ఏయూ న్యూస్, జనవరి :ఆంధ్రవిశ్వవిద్యాలయం 74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఛైర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం యొక్క ఫలం పై వివిధ పోటీలు జనవరి 26 న నిర్వహించారు. ఈసందర్భంగా, ఎఫిలియేషన్ కళాశాలలుకు చెందిన విద్యార్థులు వెయ్యి మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. బి.ఆర్. అంబేద్కర్ ఛైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్ అధ్యక్షతన జరిగిన ఈపోటీల్లో వ్యాసరచన, చిత్రలేఖనం క్విజ్, పెయింటింగ్, వక్తృత్వ పోటీలు ఉదయం 10.30 నుంచి జరిగాయి. ఈపోటీల్లో ప్రతిభ సాదించిన విజేతలకు సాయంత్రం ఏయూ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గిరిజా అగస్టిన్, ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతి ప్రధానం చేసారు. అనంతరం మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఛైర్ ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వహించచడం పట్ల ఆచార్య జేమ్స్ స్టీఫెన్ అభినందించారు. విద్యార్థులు తమ పరిజ్ఞానం పెంచుకునేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ పోటీలు నిర్వహణకు వివిధ విభాగాల ఆచార్యులు న్యాయాధికారులుగా వ్యవహరించి ప్రతిభ గల విద్యార్థులను ఎంపిక చేయడం హర్షనీయంగా పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తి వ్యవహరించి వచ్చే పోటీల్లో గెలుపు సాదించేందుకు కృషి చేయాలన్నారు. ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరున విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించచడం పట్ల ఆచార్య జేమ్స్ స్టీఫెన్ అభినందించారు. సీనియర్ న్యాయవాది పి సత్యనారయణ, డాక్టర్ వీర్రాజు, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.











# ఆంధ్రప్రదేశ్ సముద్ర తాబేళ్ల స్థితి పై వర్కుషాప్

## ప్రపంచ వన్యప్రాణి నిధి రాష్ట్ర డైరెక్టర్ ఫరీదా టాంపాల్



ఆంధ్రప్రదేశ్ సముద్ర తాబేళ్ల స్థితి పరిశోధనా సంస్థలు, ఎపి రీసెర్చి ఇనిస్టిట్యూట్, ఎపి తీర ప్రాంత జిల్లా విశ్వవిద్యాలయ ఆచార్యులు, శాస్త్రవేత్తలు అటవీ శాఖ అదికార్లు, సిఐ, ఎఫ్‌టి, ఎపిలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు పరినిధులతో డబ్ల్యుడబ్ల్యుఎఫ్ సంస్థ ఈనెల 27,28 తేదీల్లో గ్రీన్ పార్కు హొటల్లో వర్కుషాఫ్ నిర్వహించింది. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి ప్రతనిధులు అలివ్ రిడ్లె తాబేళ్ల పరిస్థితిని వివరించారు. ప్రస్తుతం ఆలివ్ రిడ్లె తాబేళ్లను అంతరించ పోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేసారు. మెరుగైన పరిరక్షణ చేపట్టే విధానం గురించి శాస్త్రవేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ సీనియర్ ఆచార్యులు డాక్టర్ బి. భరతలక్ష్మి వివిధ యూనివర్శిటీలకు చెందిన జువాలజీ ఆచార్యులు,పరిశోధకులు పాల్గొన్నారు.

ఏయూన్యూస్

# ఏయూ మహిళల బాల్‌బాడ్మింటన్ జట్టు ఎంపిక

**ఏయూ న్యూస్, జనవరి** :ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళల బాల్ బాడ్మింటన్ జట్టు ఎంపిక జరిగింది. ఈసందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. పల్లవి మహిళా జట్టును అభినందించారు. బెంగుళూరులో జరిగే ఈపోటీలకు ఆంధ్రవిశ్వవిద్యాలయం జట్టు పాల్గొంటుందని ఏయూ డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్ విజయమోహన్ తెలిపారు.వివిధ క్రీడాజట్లు ఎంపిక కూడా జరిగిందని, అలాగే వెయిట్ మహిళా యూనివర్శిటి జట్టు ఎంపిక జరిగినట్లు తెలిపారు. 2022123 ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి, సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్శిటికి పురుషులు, మహిళల జట్టు పాల్గొంట్లు తెలిపారు. పురుషులు, మహిళల విభాగంలో 75 జట్లు యూనివర్శిటి జట్లు వివిధ క్రీడా పోటీలకు పంపించడం జరుగిందన్నారు. వీటీలో చాలా వరకు వర్శిటి క్రీడాకారులు ప్రతిభ సాదించారన్నారు.పురుషుల ఖోఖో పోటీల్లో వివిధ యూనివర్శిటిలపై 3 మ్యాచ్‌లు విజేతగా నిల్చిందన్నారు. ఫుట్ బాల్ వివిధ యూనివర్శిటీలపై 4మ్యాచ్‌లు విజేతగా నిల్చిందన్నారు. హాకీ పురుషుల జట్టు 3 యూనివర్శిటి జట్లు పై విజేతగా నిల్చిందని తెలిపారు. అలాగే వర్సిటి క్రీడాకారులు చాలా వరకు ప్రతిభ సాదించారన్నారు. ఐఐపిఇ స్పోర్ట్స్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళల బాల్ బాడ్మింటన్ పోటీల్లో వర్సిటి జట్టు మంచి ప్రతిభా వంతమైన క్రీడాకారులు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా విభాగం హెడ్ క్రీడాకారులను అభినందించారు.



Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422